


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 265 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 30 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :265 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 30 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

- గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయన్న నారాయణ
- 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం 150 లక్షల చెత్తను వదిలిపోయిందని విమర్శ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి

- మిగతా 2లో



## జగన్ పీఏకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి?

- లిక్కర్ కుంభకోణంలో వైసీపీ నేతలు దోచుకున్నారన్న పట్టాభి
- అన్ని వేళ్లు తాడేపల్లి ప్యాలస్ వైపే చూపిస్తున్నాయని వ్యాఖ్య
- జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్నాయని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేతలపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ నేత పట్టాభి తీవ్ర విమర్శలు గుప్పించారు. లిక్కర్ కుంభకోణంలో వైసీపీ నేతలు కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఈ స్కామ్ లో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలస్ వైపు చూపిస్తున్నాయని చెప్పారు. గొడ్డలి పార్టీకి కూడా పీ4 పథకం ఉందని... అదేంటంటే 'పవర్, ప్రాపర్టీ, పైసా, పార్టనర్ షిప్' అని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే గొడ్డలి పార్టీ పీ4 పథకం అని చెప్పారు.

- మిగతా 2లో



## ర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు... రాహుల్ గాంధీతో షర్మిల భేటీ




- భేటీలో షర్మిల భర్త అనిల్ కుమార్, కేసీ వేణుగోపాల్
- కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు కథనాలు
- వైఎస్ఆర్టీపీని విలీనం చేసిన సమయంలో రాజ్యసభ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం

- మిగతా 2లో

## హైదరాబాద్‌లో కోట్ల రూపాయల భూకబ్జాకు యత్నం..

### పరారీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే: డీసీపీ



- నకిలీ పత్రాలతో గండిపేటలోని భూమి కబ్జాకు యత్నం
- ముగ్గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన డీసీపీ
- మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు వెల్లడి
- తహసీల్దారు ఫిర్యాదుతో విషయం వెలుగు చూసిందన్న డీసీపీ

- మిగతా 2లో

# యువతను ఇలా నిరాశపరచకూడదు

### నీట్ లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

- పేపర్ లీక్‌తో యువత తీవ్రమానసిక క్షోభ అనుభవిస్తోందన్న సుప్రీంకోర్టు
- పేపర్ లీకేజీ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ
- అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఎన్నో ఆశలతో 'నీట్' పరీక్ష రాసిన యువతను ఇలా నిరాశపరచకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో జరిగిన లీక్‌ల నుంచి గుణపాఠం నేర్చుకోలేదంటూ గతవారం కేంద్ర సంస్థ ఎన్టీఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా, నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం వల్ల యువత తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తోందని వ్యాఖ్యానించింది.

**అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ**

ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తన పర్యవేక్షణలో నిర్వహించే అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది.

పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు కేంద్ర విద్యాశాఖతో

- మిగతా 2లో





## దేశానికి రుతుపవనాల షాక్.. ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

- 2026 నైరుతి రుతుపవనాలపై ఐఎండీ కీలక అంచనా
- దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదుకు అవకాశం
- ఎల్ నినో ప్రభావమే బలహీన రుతుపవనాలకు కారణమని వెల్లడి
- జూన్‌లో ఏపీ సహా పలు రాష్ట్రాల్లో పెరగనున్న వడగాడ్పుల తీవ్రత
- దీర్ఘకాల సగటులో 90 శాతం వర్షపాతమే నమోదయ్యే సూచనలు

- మిగతా 2లో



## రిజర్వ్ చేసిన మూడు నెలల్లో తీర్పులివ్వండి

### హైకోర్టులకు 'సుప్రీం' ఆదేశాలు


పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర హైకోర్టుల్లో తీర్పు రిజర్వ్ చేసిన తర్వాత దానిని వెలువరించేందుకు అత్యధికంగా 3 నెలలు మాత్రమే సమయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టుల్లో తీర్పు రిజర్వు చేసిన తర్వాత కూడా పలు కారణాలతో

- మిగతా 2లో

## తెలంగాణలో ఉండాలంటే వీసా కావాలా?.. సీఎం రేవంత్‌కు ఏపీ బీజేపీ నేత సూటి ప్రశ్న

- తెలంగాణలో ఉండాలంటే పాస్‌పోర్ట్, వీసా కావాలా అని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్న
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ను బెదిరించిన ఎమ్మెల్యే సామేల్‌పై కేసు పెట్టాలని డిమాండ్
- హైదరాబాద్‌లో ఏపీ నేతల పెత్తనం ఏంటని ప్రశ్నించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్
- ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేస్తారనే ప్రచారంతో మొదలైన వివాదం
- ఐదు కోట్ల ఆంధ్రులను అవమానించడం న్యాయమేనా? అని విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన

- మిగతా 2లో



## కుమారుడికి మంత్రి పదవి.. రాహుల్ ముందు సిద్ధూ డిమాండ్ల జాబితా

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొ లిగిన సిద్దరామయ్య శుక్రవారం కాంగ్రె స్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పా టు, మంత్రివర్గ

- మిగతా 2లో






# వారే అత్యంత ప్రమాదకరమా? వదిలించుకునేందుకు సిద్ధమయ్యారా?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీలో ఉన్న నేతలు కొందరి విషయంలో సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. పార్టీలోనే ఉంటూ పార్టీకి ఇబ్బంది కలిగించే వారిని ఇక ఉపేక్షించకూడదని నిర్ణయించుకున్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు. ప్రత్యర్థుల కంటే పార్టీలో ఉంటూనే గోతులు తవ్వేవారు అత్యంత ప్రమాదకరమని అన్నారు. దీనికి ఉదాహరణగా కూడా పవన్ కళ్యాణ్ చెప్పారు. పౌరసరఫరాల శాఖలో బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని ఒక టీవీ ఛానెల్ కు లీకు ఇచ్చింది కూడా జనసేన నేతేనని, అందుకే మన వద్ద ఉన్న శత్రువులు అత్యంత ప్రమాదకరమని ఆయన చెప్పారు.

**పూర్తి స్థాయిలో నివేదికలు...**

ఆ తర్వాత జిల్లాల నుంచి పూర్తి స్థాయిలో నివేదికలు తెప్పించుకుంటున్నారని సమాచారం. పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని బయటకు పంపించేయాలని నేతలను ఆదేశించినట్లు తెలిసింది. అలాంటి వారు రానున్న రోజుల్లో మరింత ప్రమాదకరంగా తయారవుతారని, అందుకోసమే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగానే అటువంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ కార్యాలయం నుంచే వారిని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించాలని నేతలను కోరినట్లు తెలిసింది. మరొకవైపు వారికి, పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కూడా ప్రకటన జిల్లాల వారీగా జారీ చేయాలని కూడా పవన్ చెప్పినట్లు సమాచారం.

**కొంతకాలంగా అసమ్మతి గళాన్ని...**

జనసేనలో గత కొంతకాలంగా అసమ్మతి గళాన్ని కొందరు నేతలు వినిపిస్తున్నారు. అనేక జిల్లాల్లో తమకు పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్న నేతలపై కూడా సోషల్ మీడియలో పోస్టులు పెడుతున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ వీరిని వీలయినంత వరకూ త్వరగా వదిలించుకోవడమే మంచిదన్న అభిప్రాయానికి వచ్చారు. దాదాపు పది నుంచి పదిహేను మంది నేతలు రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి వారిని గుర్తించినట్లు సమాచారం. వారిపై త్వరలోనే వేటు వేయడానికి సర్వం సిద్ధమయింది. పార్టీని వీళు డ్యామేజీ చేసినంతగా ప్రత్యర్థి పార్టీలు కూడా నష్టం చేయడం లేదని గుర్తించని జనసేనాని ఆ దిశగా నిర్ణయం తీసుకున్నారని తెలిసింది.

## యువతను ఇలా నిరాశపరచకూడదు

- మొదటి పేజి తరువాయి

కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులలో చాలావరకు ఇప్పటికే అమలు చేసినట్లు తెలిపింది. పరీక్ష విధానంలో తాము తీసుకొచ్చిన సంస్కరణలు, భద్రతా మార్పులను కోర్టుకు వివరించింది.

ఎన్టీఏ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం 16 కొత్త సీనియర్ పోస్టులను ఏర్పాటు చేశామని, టెక్నాలజీ ఆపరేషన్స్, టెస్ట్ సెక్యూరిటీ పర్యవేక్షణకు ఇద్దరు జాయింట్ సెక్రటరీల స్థాయి అధికారులను అడిషనల్ డైరెక్టర్స్ జనరల్‌గా నియమించినట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయడం, పరీక్ష పూర్తయ్యాక 90 రోజుల పాటు ఫుటేజీని భద్రపరచాలని ఆదేశించినట్లు తెలిపింది.

భవిష్యత్తులో నీట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష మోడ్‌లో నిర్వహించాలా లేక పెన్ అండ్ పేపర్ పద్ధతిలోనే కొనసాగించాలా అనే అంశంపై అత్యున్నతస్థాయి కమిటీ సంబంధిత మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి త్వరలో ఓ నిర్ణయం తీసుకోనుందని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఐఐటీ, యూజీసీ, సీబీఎస్ఈ తదితర సంస్థల నిపుణులను ఎగ్జామినేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగస్వామ్యం చేసినట్లు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది.

## మహానాడు విజయాన్ని అందరికీ అంకితం చేస్తున్నా

- మొదటి పేజి తరువాయి

తాను ఈ పదవిని చేపట్టిన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని అన్నారు. టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందని చెప్పారు.మహానాడు 2026 విజయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, MYTDP, ITDP, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్‌ఆర్‌ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడును ప్రధాని మోదీ పిలుపుతో, అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని లోకేశ్ తెలిపారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడాన్ని చంద్రబాబు మనకు నేర్పారని... ఆ నేర్పును హైబ్రిడ్ మహానాడుకు ఉపయోగించి విజయవంతం చేశామని చెప్పారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదిక అయిందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిందని... ఇది మహానాడు సాధించిన మరో ఘన విజయమని చెప్పారు.

## హైదరాబాద్‌లో కోట్ల రూపాయల భూకబ్జాకు యత్నం..

హైదరాబాద్ ప్రాంతంలో రూ.1,500 కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నించిన ఏపీకి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరారీలో ఉన్నారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. డీసీపీ ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. నకిలీ పత్రాలతో బ్రహ్మనాయుడు, మరికొందరు కలిసి గండిపేటలో భూమి కబ్జాకు ప్రయత్నించారని తెలిపారు. గండిపేట తహసీల్దారు ఫిర్యాదుతో ఈ విషయం వెలుగు చూసిందని అన్నారు. గండిపేట సర్వే నెంబర్ 18లో భూమిని కబ్జా చేసేందుకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారని డీసీపీ వెల్లడించారు. నకిలీ పత్రాలను సృష్టించిన ముగ్గురు వ్యక్తులు నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయి కిరణ్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సర్వే నెంబర్‌లోని భూమిని క్రమబద్ధీకరించిందని తప్పుడు జీవోలు సృష్టించారని, ఇవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని అన్నారు. దీంతో అప్రమత్తమైన తహసీల్దారు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

చట్టబద్ధమైన హక్కులు లేకుండానే భూమిని విక్రయించాలని కుట్ర చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు డీసీపీ తెలిపారు. ఎకరా భూమిని

రూ.3.5 కోట్లకు విక్రయించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి బ్యాంకు పాస్ పుస్తకాలు, మొబైల్, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ భూమికి సంబంధించి ఇప్పటికే డబ్బులు చేతులు మారినట్లు గుర్తించామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

# బాదం పప్పు బాగోతాలు -7

- ఏ సెటిల్మెంట్ అయినా త్రిమూర్తుల కనుసన్నల్లోనేనా..?
- మధ్యవర్తుల ముసుగులో నడుస్తున్న మాయాజాలం..?
- ప్రభుత్వ అధికారుల నుంచి భారీ వసూళ్ల ప్రచారం..?
- పోలీస్ -- రెవెన్యూ -- మున్సిపాలిటీపై ప్రభావం చూపుతున్నారనే గుసగుసలు..!
- తాడేపల్లిగూడెం కేంద్రంగా విస్తరించిన నెట్‌వర్క్‌పై అనుమానాలు..!
- పెంటపాడులో ఇనాం భూముల ఆన్‌లైన్ ప్రక్రియపై ప్రశ్నల వర్షం..!
- నిబంధనల కంటే ముందే ఫైళ్లు పరుగులు పెట్టాయా..?
- ఆరోపణలపై స్పందించేది ఎవరు..?
- విచారణ చేపట్టేది ఎప్పుడు..?

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/తాడేపల్లిగూడెం, మే 29:** తాడేపల్లిగూడెం పట్టణం నుంచి పెంటపాడు మండలం వరకు ఇటీవల వినిపిస్తున్న కొన్ని ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. అధికార వ్యవస్థ చుట్టూ తిరుగుతున్న ఈ ప్రచారాలు, మధ్యవర్తుల పాత్ర, భూ వ్యవహారాలపై తలెత్తుతున్న సందేహాలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారినట్లు సమాచారం.

స్థానిక వర్గాల కథనం ప్రకారం, తాడేపల్లిగూడెం పట్టణంలో ఒక ప్రభుత్వ అధికారిని లక్ష్యంగా చేసుకుని కొందరు మధ్యవర్తులు ద్వారా "బాదం పప్పు" భారీ మొత్తాలు వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో లక్షల రూపాయల మేర నగదు చేతులు మారినట్లు విశ్వసనీయ ప్రచారం జరుగుతోంది..? స్థానికంగా ఈ అంశం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీస్తుంది.

**త్రిమూర్తుల మాయాజాలమా..?**

"అధికారులతో మాకు పరిచయాలు ఉన్నాయి...", "మీ సమస్య పరిష్కరిస్తాం...", "మీ పని వెంటనే పూర్తి చేస్తాం..." అంటూ కొందరు వ్యక్తులు అమాయక ప్రజలను ప్రభావితం చేసి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. ప్రస్తుతం తాడేపల్లిగూడెంలో వినిపిస్తున్న ప్రచారాలు కూడా అదే తరహాలో ఉన్నాయా..? లేక వాస్తవంగా ఏదైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా..? అన్నది శాఖ పరమైన విచారణలో తేలాల్సి ఉంది.

**ఏ సెటిల్మెంట్ అయినా కేరాఫ్ త్రిమూర్తులేనా..?**

జిల్లాలో జరిగే ఏ చిన్న సెటిల్మెంట్ అయినా ఏ పెద్ద లావాదేవీలైనా... ఈ ముగ్గురు కనుసనల్లోనే జరుగుతాయని వీరికి తెలియకుండా చీపురుపల్లి కూడా బయటకు వెళ్ళదని, అంత నెట్వర్క్ ఈ ముగ్గురు మధ్య ఉందని ఒక విధంగా చెప్పాలంటే.. తాడేపల్లిగూడెం అడ్డాగా చేసుకుని పరిపాలనా పరంగా పోలీస్, రెవెన్యూ.. మున్సిపాలిటీ ను మీరు ముగ్గురు మూడు ముక్కలుగా పంచుకున్నారని సమాచారం... ఎస్.బి అయిన ఇంటెలిజెన్స్ అయినా వారికి దాసోహం అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి... మరి దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సిందే..?

**పెంటపాడులో ఇనాం భూముల వ్యవహారం...**

ఇదే సమయంలో పెంటపాడు మండల పరిధిలోని సునీల్ ఇనాం భూములకు సంబంధించిన అంశాలు కూడా చర్చనీయాంశంగా మారుతున్నాయి. భూ నమోదు, ఆన్‌లైన్ ప్రక్రియలు, అర్హత ప్రమాణాలకు సంబంధించిన కొన్ని వ్యవహారాలపై స్థానికంగా అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొన్ని ఫైళ్లు అసాధారణ వేగంతో ముందుకు వెళ్లాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలు, పరిపాలనా విధానాలు పూర్తిగా అమల్లోకి రాకముందే చాలా వరకు ఆన్ లైన్ ప్రక్రియలు జరిగాయని..? ఈ ప్రక్రియలన్ని అన్ని చట్టబద్ధంగానే జరిగాయా..? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. భూ వ్యవహారాల్లో అన్ని నిబంధనలు పాటించారా..? ప్రజల నుంచి వసూళ్ల ఆరోపణల్లో ఎంత వరకు నిజం ఉంది..? సంబంధిత శాఖలు విచారణ చేపడతాయా..? ఆరోపణలపై బాధ్యులు స్పందిస్తారా..? ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు సమాధానం ఎవరు చెబుతారు..?

ంచివరిగా ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజలకు విశ్వాసం ఉండాలంటే ప్రతి ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని సామాన్యులు అభిప్రాయపడుతున్నారు. ఆరోపణలు నిజమా కాదా అన్నది విచారణలో తేలాల్సి ఉన్నప్పటికీ, ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎపిసోడ్ -17 లో**

**తాడేపల్లిగూడెంలో అంతా కామనే...**
**అందరిదీ ఒకదారి.. బాదంపప్పుది దొడ్డి దారి...**
**పై అధికారినే కంట్రోల్ లో పెడుతున్నాడట..?**
**త్రిమూర్తులు బాగుంటే బాదం పప్పు బాగున్నట్టేనా..?**

## జగన్ పీఏకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి?

- మొదటి పేజి తరువాయి

జగన్ పీఏ నాగేశ్వరరావు (కేఎన్ఆర్) భార్య ఖాతాలోకి 2019–24 మధ్య కాలంలో రూ. 20 కోట్లు వచ్చాయని ఆరోపించారు. ఒక సాధారణ పీఏ భార్య ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. బెంగళూరుతో పాట పలు ప్రాంతాల్లో ప్లాట్లు ఎలా వచ్చాయని నిలదీశారు. జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్నాయని అన్నారు. మరోవైపు లిక్కర్ స్కామ్ లో కేఎన్ఆర్ ను సిట్ అధికారులు నిన్న ప్రశ్నించారు. నిన్న ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు విచారించారు.

## ర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు... రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది.వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది.రాహుల్ గాంధీతో భేటీ అనంతరం షర్మిల కారులో వెళుతుండగా మీడియా పలకరించింది. ఈ సమావేశంలో ఎప్పటిలా సాధారణ సమీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీలో షర్మిలతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## తెలంగాణలో ఉండాలంటే వీసా కావాలా?.. సీఎం రేవంత్‌కు ఏపీ బీజేపీ నేత సూటి ప్రశ్న

ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు సంబంధించిన వివాదం తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు. "తెలంగాణలో బతకాలంటే ప్రత్యేక పాస్‌పోర్ట్, వీసా ఏమైనా కావాలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు?" అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను ఉద్దేశించి 'వెంటనే జూబ్లీహిల్స్ వదిలి వెళ్లిపోవాలి' అంటూ బెదిరింపులకు దిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని తెలంగాణ డీజీపీని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులకే ఇలాంటి బహిరంగ బెదిరింపులు వస్తే, ఇక తెలంగాణలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఐదు కోట్ల మంది ఆంధ్రులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజలు అందరినీ ప్రేమించే వారని, కానీ కొందరు రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**వివాదానికి నేపథ్యం ఇదే..**

మూడు రోజుల క్రితం ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్ వచ్చారంటూ ప్రచారం జరిగింది. దీనిపై కొందరు జర్నలిస్టులతో కలిసి తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించారు. చంద్రబాబు, పవన్‌లకు హైదరాబాద్‌లో ఏం పని అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులపై అరాచకాలు సాగవని హెచ్చరించారు. బతకడానికి తెలంగాణకు వచ్చిన వారు పద్ధతిగా ఉండాలని, పెత్తనం చెలాయిస్తామంటే ఊరుకునేది లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 60 ఏళ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఆంధ్రా నేతలకు వ్యతిరేకంగా పోరాటం వస్తుందని ఆయన హెచ్చరించడంతో ఈ వివాదం ముదిరింది.

## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది.ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది.ప్రాంతాల వారీగా చూస్తే.. దేశంలోని అధిక వర్షాధార వ్యవసాయ ప్రాంతాలు ఉండే 'మాన్‌సూన్ కోర్ జోన్'లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేశారు. ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, వాయువ్య, మధ్య, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో లోటు వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది. అయితే, వాయువ్య, ఈశాన్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్పంలోని తూర్పు భాగాలలో అక్కడక్కడా సాధారణం నుంచి

అధిక వర్షపాతం కురవవచ్చని పేర్కొంది.

ఇక, జూన్ నెలకు సంబంధించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ హెచ్చరించింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వడగాడ్పులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నీటి యాజమాన్య పద్ధతులు, కరవును తట్టుకునే విత్తనాల ఎంపిక వంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సలహా ఇచ్చింది. జులై నెలకు సంబంధించిన పూర్తిస్థాయి అంచనాలను జూన్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు ఐఎండీ వెల్లడించింది.

## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

- మొదటి పేజి తరువాయి

అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్ గా మారుస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.

## రిజర్వ్ చేసిన మూడు నెలల్లో తీర్పులివ్వండి

- మొదటి పేజి తరువాయి

తీవ్ర జాప్యాలు చోటు చేసుకోవడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిష్ విపిన్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం పలు అంశాలపైనా హైకోర్టులకు మార్గదర్శకాలు జారీ చేసింది. టాయిలెట్‌లో పాత్రల్ని కడగడంపై ఐఆర్‌సీటీసీకి నోటీసు వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 3 నెలల కంటే ముందే తీర్పులను ఆశిస్తున్నాం.

బెయిల్ దరఖాస్తులపై అదే రోజు తీర్పులు ప్రకటించడం ఆదర్శనీయమని.. ఒక వేళ తీర్పు రిజర్వు చేస్తే మర్నాడే దానిని వెలువరించాలి.

బెయిల్‌పై తీర్పు వెలువడిన రోజునే జైలు అధికారులకు ఆర్డర్లను వెంటనే పంపించాలి.

విచారణలోని ఖైదీలను బెయిల్ లభించిన అదే రోజున.. లేకపోతే మరుసటి రోజున విడుదల చేసేయాలి.

ట్రయల్ కోర్టులు నిబంధనలు పాటించిన వెంటనే ఆ విషయాన్ని సంబంధిత రాష్ట్ర హైకోర్టులకు తెలియజేయాలి.

తీర్పులో అమలు చేయాల్సిన భాగాన్ని మాత్రమే ఓపెన్ కోర్టులో వెల్లడించాలి. ఇక తీర్పునకు గల కారణాలతో సహా పూర్తికాపీని ఏడు రోజుల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఈ మార్గదర్శకాలను అమలు చేయడానికి సంబంధిత హైకోర్టుల వెబ్‌సైట్‌లలో ఆయా చీఫ్ జస్టిస్‌ల పర్యవేక్షణలో తగిన మార్పులు చేయాలి.

తీర్పు రిజర్వు చేసిన మూడు నెలల్లో వెలువరించకపోతే.. దానిని రిజిస్ట్రార్ జనరల్ సంబంధిత హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎదుటకు తీసుకెళ్లాలి. తీర్పు వెలువరించేందుకు చీఫ్ జస్టిస్ మరో రెండువారాల సమయం ఇవ్వొచ్చు.

అప్పటి తీర్పు రాకపోతే.. కేసును మరో బెంచ్‌కు కేటాయించాలి.

వాదనలు ముగిసి తీర్పు తేదీని రిజర్వు చేస్తే.. దానిని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా వెల్లడించాలి.

ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్ ఈ మార్గదర్శకాలను తమ చీఫ్ జస్టిస్‌ల ముందుకు తీసుకెళ్లాలి.

2025లో ఝార్ఖండ్ హైకోర్టు వెలువరించిన తీర్పును వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంపై వచ్చిన పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.

## కుమారుడికి మంత్రి పదవి.. రాహుల్ ముందు సిద్ధూ డిమాండ్ల జాబితా

- మొదటి పేజి తరువాయి

కూర్పుపై వీరిద్దరూ సమాలోచనలు జరిపారు. సిద్ధూ రాజకీయ భవిష్యత్తుపైనా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాహుల్ ముందు సిద్ధరామయ్య పలు డిమాండ్లను ఉంచినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. తన కుమారుడు యతీంద్రకు కీలకమైన మంత్రిత్వశాఖను కేటాయించాలని ఆయన హైకమాండ్‌ను కోరినట్లు తెలిపాయి.

రాజీనామా అనంతరం సిద్ధరామయ్య గురువారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం ఉదయం ఆయన కుమారుడితో కలిసి రాహుల్ గాంధీ ని కలిశారు. రాజ్యసభకు వచ్చేందుకు తనకు ఆసక్తి లేదని.. కర్ణాటక రాజకీయాల్లోనే ఉండాలని అనుకుంటున్నట్లు సిద్ధూ తెలిపారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు గంటసేపు జరిపిన చర్చల్లో కొత్త మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి పదవి తమ వర్గం వారికి ఇవ్వాలని అడిగినట్లు తెలిపాయి. ఇక, తన కుమారుడికి, విధేయులకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని సిద్ధరామయ్య కోరినట్లు వెల్లడించాయి.తన కుమారుడు యతీంద్రకు వైద్య, విద్య.. వెనుకబడిన తరగతుల వంటి కీలక శాఖల్లో ఏదో ఒకటి కేటాయించాలని ఆయన అడిగినట్లు సమాచారం. లేదంటే గతంలో డీకే శివకుమార్ నిర్వహించిన పరిశ్రమలు, జలవనరుల శాఖ అయినా ఇవ్వాలని గట్టిగా పట్టుబట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ నియామకాలతో పాటు మంత్రివర్గ పదవుల కేటాయింపులకు సంబంధించి పలువురు నేతల జాబితాను సిద్ధరామయ్య.. రాహుల్ గాంధీకి అందజేశారు. ఈ భేటీ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో ఆయన భేటీ అయ్యారు.

# కొత్తమ్మ తల్లి హుండీ ఆదాయం రూ. 4.41లక్షల.



**టెక్కలి, పెన్ పవర్ మే 29 :** కోటబొమ్మాళి మండల కేంద్రం లోని శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల హుండీలను 65 రోజులకు గాను లెక్కించగా రూ.4.41.862లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈ.ఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. రావివలస ఈ.ఓ
జి. గురునాద్ పర్యవేక్షణలో శుక్రవారం ఈ లెక్కింపు జరగగా గ్రామ పెద్దలు సమక్షంలో విప్పి లెక్కించామని ఈ.ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవింద్, సభ్యులు బొమ్మాళి ప్రసాద్, పాత్రుని గోపి, దేవాది లక్ష్మణరావు, నౌకాపు నాగరాజు, చిగురువలస కనకరాజు, పోలీస్ లు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సింహాచలంలో అంగరంగ వైభవంగా "స్వాతి హోమం"







### భక్తి పారవశ్యంతో కళకళలాడిన సింహగిరి
### భక్తులను ఆప్యాయంగా పలకరించిన ఆలయ ఈవో జల్లేపల్లి వెంకటరావు

సింహాచలం, పెన్ పవర్, మే 29 : ప్రకృతి సోయగాల నడుమ కొండల మధ్య వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలంలో శుక్రవారం స్వామివారి జన్మనక్షత్రం "స్వాతి" సందర్భంగా నిర్వహించిన "స్వాతి హోమం" అత్యంత వైభవంగా జరిగింది. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవం సందర్భంగా సింహగిరి ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. పచ్చని అడవులు, ఔషధ మొక్కల సుగంధ గాలులు, గంగధార ప్రవాహం మధ్య వెలసిన ఈ పవిత్ర క్షేత్రంలో భక్తులు అపూర్వమైన దైవానుభూతిని పొందారు.

వేల ఏళ్ల చారిత్రక వైభవాన్ని సంతరించుకున్న సింహాచల క్షేత్రంలో నిర్వహించిన ఈ స్వాతి హోమంలో ప్రత్యక్షంగా 505 మంది దంపతులు, పరోక్షంగా 98 మంది దంపతులు పాల్గొన్నారు. మొత్తం 603 జంటలు స్వామివారి అనుగ్రహం కోసం ఈ పవిత్ర హోమ సేవలో భాగస్వాములయ్యారు. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ప్రభాత ఆరాధనలు నిర్వహించగా, అనంతరం ఆలయ ఉత్తర రాజగోపురం సమీపంలోని వార్షిక కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో శ్రీ సుదర్శన స్వామివారిని ఆశీనులను చేసి వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు మరియు ఇతర అర్చక స్వాములు కలశారాధన, మండపారాధన, బింబారాధనలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ జరిపించారు. తదుపరి అగ్ని ప్రతిష్ఠాపన, పంచసూక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాల అవాహనతో హోమ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మహాపూర్ణాహుతి అనంతరం కలశంతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించి, పవిత్ర తీర్థ జలాలను భక్తులకు ప్రోక్షణ చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య యజ్ఞప్రసాదాలను అందజేశారు. స్వాతి హోమం సందర్భంగా వార్షిక కళ్యాణ మండపాన్ని ఆధ్యాత్మిక శోభతో ప్రత్యేకంగా అలంకరించారు. హోమగుండం చుట్టూ భక్తులను కూర్చోబెట్టి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేష ఆకర్షణగా నిలిచింది.

ఆలయ ఈవో జల్లేపల్లి వెంకటరావు ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు వాడ్రేవు రమణమూర్తి, పిల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో తాగునీరు, దర్శనం, ప్రసాదాల పంపిణీ, భోజన వసతి తదితర సౌకర్యాలను సమృద్ధిగా కల్పించారు. ప్రత్యేకంగా స్వాతి హోమంలో పాల్గొన్న ఉభయదాతలకు ఆలయ అధికారులు ఆప్యాయతతో భోజన ఏర్పాట్లు చేయడం భక్తులను ఆకట్టుకుంది. "ఇంకొంచెం వేసుకోండి", "భోజనం బాగుందా?", "పూజ సంతృప్తికరంగా జరిగిందా?" అంటూ ప్రతి భక్తుని స్వయంగా పలకరిస్తూ ఆలయ ఈవో జల్లేపల్లి వెంకటరావు చూపిన ఆత్మీయత భక్తుల మనసులను గెలుచుకుంది. భక్తుల పట్ల ఆయన ప్రదర్శించిన వినయం, సేవాభావం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మహోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు దంపతులు, ధర్మకర్త మండలి సభ్యులు కరకదేముడు దంపతులు, చలుమూరి భారతి దంపతులు, మధుపాడ సన్యాసిరావు, శ్రీమతి శ్రీలత, పి.ఉషశ్రీ దంపతులు, గణపతిరావు తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ఈవో జల్లేపల్లి వెంకటరావు పర్యవేక్షణలో ప్రధానార్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వాతి హోమం కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు, సీనియర్ మరియు జూనియర్ సహాయకులు సమన్వయంతో సేవలందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వాతి హోమం ప్రారంభం నుంచి యజ్ఞప్రసాదాల పంపిణీ వరకు ప్రతి కార్యక్రమాన్ని శ్రద్ధతో నిర్వహించి భక్తుల ప్రశంసలు అందుకున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఉచిత భోజన సౌకర్యాన్ని పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారు గుల్జర్ నటరాజన్

అర్జీదారులు ఉచిత భోజన కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి



**పాడేరు, పెన్ పవర్, మే 29:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే లబ్ధిదారులు, అర్జీదారులు ఉచిత భోజన సౌకర్యాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు చీఫ్ పాలసీ అధికారి గుల్జర్ నటరాజన్ అన్నారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నిషాంతి టి గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత భోజన సౌకర్యాన్ని ఆయన శుక్రవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన భోజన శాలను సందర్శించి, అక్కడ లబ్ధిదారులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని నిరంతరం అందించాలని ఆదేశించారు.
ప్రభుత్వ సేవల కోసం వచ్చే సామాన్య ప్రజల సంక్షేమే ప్రాధాన్యతగా భావించి, భోజన సదుపాయంలో ఎక్కడా రాజీ పడకూడదని గుల్జర్ నటరాజన్, చీఫ్ పాలసీ అధికారి తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి టి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, ఐటిడిఏ పరిపాలన అధికారి హేమలత, సర్వ శిక్ష అభియాన్ అధికారి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహణ అధికారులు, ఇతర సిబ్బందితో పాటు భోజనం చేసిన అర్జీదారులు ఈ ఉచిత భోజన సౌకర్యంపై హర్షం వ్యక్తం చేశారు.

## విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



- మిగతా 5లో...

# గిరిజన ప్రాంతాలలో వైద్య మౌలిక వసతులు అభివృద్ధి, సేవలు బలోపేతం చేయడమే లక్ష్యం







### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**పాడేరు, పెన్ పవర్, మే 29:** మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందడమే లక్ష్యంగా జిల్లా అధికారులు, వైద్య బృందం పనిచేయాలని రాష్ట్ర వైద్యఓఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించారు.పాడేరు ప్రభుత్వ కళాశాల సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం, వైద్య సిబ్బందితో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గతంతో పోలిస్తే వైద్య సేవలు 130% పెరిగాయన్నారు. నెలకు 1.5 లక్షల మంది రోగులు వస్తుండగా ఇప్పుడు 2.5 లక్షలకు చేరిందని, విశాఖపట్నానికి రిఫర్లు 600 నుంచి 250కు తగ్గాయని తెలిపారు. భవిష్యత్తులో ఒక్క పేషెంట్ కూడా విశాఖ వెళ్లాల్సిన అవసరం రాకుండా స్థానికంగానే అత్యుత్తమ వైద్యం అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**ప్రధాన అంశాలు:**

- పాడేరు మెడికల్ కాలేజీ: గత ఏడాది 50 సీట్లు ఉండగా ఈ ఏడాది 100కి పెరిగాయి. మొత్తం కళాశాల స్ట్రెంత్ 200కు చేరనుంది.
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు: 15వ ఆర్థిక సంఘం, పిఎం అభీమ్ కింద రాష్ట్రానికి రూ. 1200 కోట్లు మంజూరు. అల్లూరి జిల్లాకు రూ. 112 కోట్లతో 239 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 12 బీపీహెచ్‌యూలు, 2 పీహెచ్‌సీలు 2–3 నెలల్లో పూర్తి.
- డిజిటల్ హెల్త్: ఏపీలో 4.96 కోట్ల ఆభా ఐడీలు, 11.96 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు సృష్టించారు. "సంజీవని" ప్లాట్‌ఫారమ్ ద్వారా వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ.
- వ్యాధుల నియంత్రణ: 104 సేవల ద్వారా 56 లక్షల మందికి 42 రకాల పరీక్షలు, ఎన్సీడీ స్క్రీనింగ్. సికిల్ సెల్ పరిశోధన కోసం కేజీహెచ్‌లో రూ. 6 కోట్లతో కేంద్రం.
- క్యాన్సర్ చికిత్స: కేజీహెచ్, కర్నూలు, కడప, గుంటూరులో పెట్ స్కానర్, లీనాక్ మిషన్లతో అత్యాధునిక చికిత్స.

జిల్లా కలెక్టర్ నిషాంతి టి మాట్లాడుతూ, ఓపీ అడ్మిషన్లు 1.58 లక్షల నుంచి 2.52 లక్షలకు, ఐపీ అడ్మిషన్లు 15 వేల నుంచి 19 వేలకు పెరిగాయని తెలిపారు. మాతృ, శిశు మరణాల రేటు సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా చింతపల్లి క్లస్టర్‌లో పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైందని, దాన్ని జిల్లా అంతా విస్తరిస్తున్నామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో కృష్ణ మూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 170 కేజీల గంజాయి స్వాధీనం నలుగురు అరెస్ట్ - కారు, బైక్ సీజ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. జీకే వీధి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సురేష్ కి అందిన నమ్మకమైన సమాచారం మేరకు పాతవీధి జంక్షన్ వద్ద తన సిబ్బంది, ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీలేరు నుంచి చింతపల్లి వైపు వస్తున్న ఒక కారు, ఒక బైక్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా కారులో 170 కేజీల గంజాయి లభ్యమైంది. దీంతో పోలీసులు వెంటనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టైన వారిలో చిత్తూరుకు చెందిన దామోదరం, రాజానగరానికి చెందిన సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, జీకే వీధికి చెందిన మార్క్ అలియాస్ సిద్ధూ ఉన్నారు. కేసుకు సంబంధించి కారు, బైక్‌తో పాటు 170 కేజీల గంజాయిని మధ్యవర్తుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను జీకే వీధి సీఐ సుధాకర్ చింతపల్లి కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరిచినట్లు తెలిపారు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గిరిజన ప్రాంతంలో ఉపాధి హామీ నిధుల వాటా మార్పు

**గిరిజనులకు అన్యాయం జరుగుతోంది:**

**రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు**



**పాడేరు, పెన్ పవర్, మే 29:** కిండశీగి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలతో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, గతంలో ఉపాధి హామీ పథకం నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం, కేంద్ర ప్రభుత్వం 90 శాతం భరించేదని తెలిపారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం భరించే దశకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేక గిరిజన ప్రాంతంలో పాత పద్ధతిలోనే పనులు చేపడితే గిరిజనులకు న్యాయం జరుగుతుందని, పనులు కూడా ఎక్కువగా జరిగే పరిస్థితి కలుగుతుందని నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. నిధుల వాటా పెరగడంతో గిరిజన ప్రాంతాల్లో పనులు మందగిస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తూ, పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమీక్షలో ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి కాలంలో పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక సమ్మర్ కిట్లు పంపిణీ

**జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్**



**పాడేరు, పెన్ పవర్, మే 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ కార్యాలయం పాడేరు వద్ద వేసవి కాలంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్రత్యేక సమ్మర్ కిట్లను జిల్లా పోలీసు అధికారి అమిత్ బర్దార్, ఐపిఎస్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి సీసాలు, టోపీలు, కూలింగ్ కళ్ళజోళ్ళు, చేతి తొడుగులు అందజేశారు. తీవ్ర ఎండలు మరియు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో విధులు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీసు అధికారి అవగాహన కల్పించారు.

విధుల సమయంలో తరచుగా నీరు తాగడం, ఎండలో ఎక్కువసేపు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ బి. అప్పల నాయుడు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ జి. సంజీవరావు, పాడేరు ఇన్‌స్పెక్టర్ దీనబంధు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా అమిత్ బర్దార్, ఐపిఎస్ తెలిపారు.

# ఎడ్సెట్ ఫలితాల్లో మెరిసిన సాయి ప్రశాంతి



**టెక్కలి, పెన్ పవర్ మే 29 :** ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన ఎడ్సెట్ ఫలితాల్లో కోటబొమ్మాలి మండలం ఎలమంచిలి గ్రామానికి చెందిన కిల్లి సాయి ప్రశాంతి రాష్ట్ర స్థాయి 10 వ ర్యాంక్ సాధించారు. తన తండ్రి కెల్లి అప్పన్న శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. ఇతను గత కొంతకాలంగా జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తద్వారా పోలీస్ శాఖలో చిరకాలం గుర్తుండి పోయేలా అనేక కార్యక్రమాలు రూపకల్పన చేశారు. సాయి ప్రశాంతి ర్యాంకు సాధించడం పట్ల పోలీస్ అధికారులు సిబ్బంది ఆమెను అభినందించారు. అలాగే గ్రామంలో కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. సాయి ప్రశాంతి మరిన్ని ర్యాంకులు సాధించాలని వారు ఆకాంక్షించారు. సాయి ప్రశాంతి తండ్రి ఉద్యోగరీత్యా అనేక పాఠశాలలో, అనేక కోర్సులు చేస్తూ అన్నింట ఉత్తమ ఫలితాలు సాధించింది. నేడు ఎడ్సెట్ లో రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంక్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# రెండు గ్రామాల మధ్య భూమి తగాదా..



**హుకుంపేట పెన్ పవర్ మే 29** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం భూరివలస మరియు గంగోడి గ్రామ ప్రజలు భూమి విషయమై గొడవ పడ్డారు దీంతో పచ్చని ప్రశాంతమైన వాతావరణం కలిగిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది హుకుంపేట మండలం శాంతియుతంగా ఉండే మండలం. గొడవలకు అల్లర్లకు దూరంగా ప్రకృతికి దగ్గరగా మంచు సోయగాలు ఒడిలో ప్రశాంతంగా ఉండే గ్రామాలు గొడవలతో రేకెత్తడం ఇది అనూహ్యమైన సంఘటనే అని చెప్పాలి గంగోడి గ్రామ ప్రజలు పొలంలో పని చేసుకుంటూ ఉండగా బూరివలస గ్రామ ప్రజలు దాదాపుగా 20 మంది వచ్చి గంగోడి గ్రామ ప్రజలపై విరుచుకుపడ్డారని ఆ గ్రామ ప్రజలు అన్నారు అయితే గతంలో. ఇరు గ్రామాల ప్రజలు అనేక మార్లు భూమి విషయంలో గొడవపడ్డారని. అయితే పెద్దల మధ్య అనేక మార్లు సర్దుబాట్లు అయినప్పటికీ బూరివలస గ్రామ ప్రజలు అనూహ్యంగా గంగోడి గ్రామ ప్రజలపై దాడి చేయడం కలకలం రేపిందని గ్రామ ప్రజలు వాపోయారు దాదాపుగా ఏడు మందికి తీవ్ర గాయాలు అయినట్టు సమాచారం. వెంటనే చుట్టుపక్కల వారు స్పందించి 108 కి ఫోన్ చేయగా రెండు వాహనాలతో ఈఎంటి మరియు పైలెట్లు లోకేష్. చంద్రశేఖర్. రామకృష్ణ మణికంఠ హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు సిఐ విజయకుమార్ మరియు ఎస్ఐ దుర్గాప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని పూర్తి విచారణ చేసి ఇలాంటివి మరలా పురావతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు కౌన్సిలింగ్ ఇస్తామని తెలియజేశారు

# పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ అండ

**లబ్ధిదారునికి చెక్కు అందజేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 29 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 60వ వార్డుకు చెందిన వాడలపూడి లక్ష్మణ్‌రావుకు మంజూరైన రూ.42,927 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే గణబాబు తమ కార్యాలయంలో అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన సహాయం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గణబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు లక్ష్మణ్‌రావు మరియు వారి కుటుంబ సభ్యులు స్పందిస్తూ.. అత్యవసర సమయంలో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఊరటనిచ్చిందన్నారు. తమ సమస్యను గుర్తించి సీఎంఆర్ఎఫ్ మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే గణబాబుకి, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సింహాచలంలో స్వచ్ఛంద సేవా సంస్థలతో అవగాహన -- శిక్షణ సదస్సు

**భక్తులకు డిజిటల్ సేవలు మరింత చేరువ చేసేందుకు దేవస్థానం ప్రత్యేక చర్యలు**



**సింహాచలం, పెన్ పవర్, మే 27 :** భక్తులకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు ఇబ్బందుల్లేని సేవలు అందించాలనే లక్ష్యంతో శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక “అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం (ఎవర్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం)” నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని డిజిటల్ సేవలపై శిక్షణ పొందారు.

దేవస్థానం ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో, ఆలయానికి వచ్చే భక్తులు పూజలు, ప్రత్యేక దర్శనాలు, సేవా టికెట్లు వంటి వాటిని డిజిటల్ పద్ధతుల్లో ఎలా సులభంగా పొందవచ్చో సభ్యులకు సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా మనమిత్ర యాప్/పోర్టల్, ఆన్‌లైన్ బుకింగ్ విధానం, క్యూఆర్ కోడ్ స్కానింగ్ సౌకర్యం, కియాస్క్ మిషన్ల వినియోగం వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమోతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో జె. వెంకట్రావు మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, క్యూ లైన్లలో ఇబ్బందులు తగ్గించేందుకు డిజిటల్ సేవలను విస్తృతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. భక్తులు ముందస్తుగా సేవలు మరియు దర్శన టికెట్లు బుక్ చేసుకునే విధానాన్ని మరింత సులభతరం చేశామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఇకపై ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు డిజిటల్ సేవలపై ప్రత్యక్షంగా సహాయం చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లలితా దేవి సేవా సంఘం, వసుంధర సేవా సంఘం, నారాయణ సేవా సంఘం, శ్రీ వరాహ లక్ష్మీనరసింహ సేవా సంఘం, శ్రీహరి సేవా సంఘం, హరే కృష్ణ జ్వాల నరసింహ సేవా సంఘం, భక్తి సకల దేవతా సేవా సంఘం, తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సదస్సు అనంతరం సేవా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం చేపడుతున్న ఆధునిక సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. దేవస్థానం ఈవో తీసుకుంటున్న నిర్ణయాలకు, ఐటీ విభాగం చేపడుతున్న కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

భక్తుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన డిజిటల్ సేవలను ప్రతి భక్తుడు వినియోగించుకోవాలని దేవస్థానం ఈవో జె. వెంకట్రావు కోరారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమావేశం



గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29: జూన్ 4వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలపై మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు జీకే వీధి తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రాధాన్యతను, కార్యక్రమం విజయవంతానికి అన్ని వర్గాల భాగస్వామ్యం అవసరాన్ని వివరంగా తెలియజేశారు. ఇంటింటి ధృవీకరణ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు)తో సమన్వయం చేసుకుంటూ, సంబంధిత రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుకుగా పాల్గొనాలని ప్రతినిధులకు సూచించారు.ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ కోరారు.

# వి.ఎం.ఆర్.డి.ఎ అదనపు కమిషనర్‌గా దాట్ల కీర్తి బాధ్యతల స్వీకరణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ అదనపు కమిషనర్‌గా దాట్ల కీర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీ వల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఆమెను వి ఎం ఆర్ డి ఎ అదనపు కమిషనర్‌గా నియమించారు.ఈ సందర్భంగా ఆమె వి ఎం ఆర్ డి ఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్,ను మర్యాదపూర్వకంగా కలిసి అనంత రం తన బాధ్యతలను చేపట్టారు.దాట్ల కీర్తి గతంలో వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శిగా సేవలం దించిన అనుభవం కలిగి ఉన్నారు. పరిపాలనా వ్యవహారాల్లో ఆమెకు ఉన్న అనుభవం సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. అదనపు కమిషనర్‌గా విధుల్లో చేరిన సందర్భం గా వి ఎం ఆర్ డి ఎ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారుల నిర్లక్ష్యంతో గొర్రెల మృతి.



**హుకుంపేట పెన్ పవర్ మే29** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం లో. గల భీమవరం పంచాయితీ, గంగ రాజు పుట్టు గ్రామం లో విద్యుత్ లైన్ ఎర్త్ కావడం తో జన్ని రమేష్ కు సంబంధించిన 3 గొర్రెలు షాక్ తో మృతి చెందాయి.ఎన్నోసార్లు విద్యుత్ శాఖ అధికారుల కు విద్యుత్ లైన్ సరి చేయాలనీ, లేదా మార్చాలని కోరిన సమస్య పరిస్కారం చేయలేదని గంగరాజు పుట్టు గ్రామస్తులు తెలిపారు. గొర్రెలు కాకుండా మనుషులకు షాక్ తగిలి ఉంటే, తీవ్ర ప్రాణ నష్టం జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేపట్టాలని లేదా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. మూడు గొర్రెలు చనిపోవడంతో రమేష్ కు దాదాపు 40 వేల రూపాయలు నష్టపోయానని దీనికి కారణం పూర్తిగా అధికారులేనని అధికారులు నిర్లక్ష్యమే నేడు గొర్రెలు మృతి చెందాయని. అదే స్థానంలో మనుషులు మృతిచెంది ఉంటే. వెలకట్టలేమని దానికి బాధ్యతలు ముమ్మాటికి అధికారులేనని గ్రామ ప్రజలు వాపోయారు

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి షెడ్యూల్ విడుదల

**జూన్ 2 నుంచి 9 వరకు 11 గ్రామాల్లో పంపిణీ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గత రెండేళ్ల క్రితం రీ-సర్వే పూర్తైన గ్రామాల్లో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జీకే వీధి తహసీల్దార్ తెలిపారు.పాడేరు డివిజన్ పరిధిలోని జీకే వీధి మండలంలోని 11 గ్రామాలకు సంబంధించి జూన్ 2వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తం 1169 ఖాతాలకు చెందిన రైతులకు ఈ పుస్తకాలను అందజేయనున్నారు.సాగులు, బూసులు గ్రామాలకు జూన్ 2న, నీలవరం, సురవరం గ్రామాలకు జూన్ 3న, అసరాడ, చినజడుమూరు గ్రామాలకు జూన్ 4న పంపిణీ చేపట్టనున్నారు. అలాగే చిలకవీధి గ్రామానికి జూన్ 5న, కొరపల్లి, గుడివాడ గ్రామాలకు జూన్ 6న, సిగనపల్లి గ్రామానికి జూన్ 8న, దారకొండ గ్రామానికి జూన్ 9న పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత రైతులు నిర్ణీత తేదీల్లో గ్రామ సచివాలయాలకు హాజరై పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వీకరించాలని తహసీల్దార్ సూచించారు.

# 36 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు .



చీపురుపల్లిపెన్ పవర్ మే 29. చీపురుపల్లి మండలంలోని పెదనపల్లి గ్రామంలో శుక్రవారం నాడు విజయనగరానికి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 36 మందికి ఉచిత నేత్ర కంటి ఆపరేషన్స కొరకు ఎంపిక చేశారు. చీపురుపల్లి క చెందిన మానవీహిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈరోజు మానవీయత స్వచ్ఛంద సంస్థ, అధ్యక్షులు బి వి గోవిందరాజులు చీపురుపల్లి మండలం పెద్ద నడిపెల్లి గ్రామ పెద్దలు యువత ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి, విజయనగరము వారుచే నేత్ర వైద్య ఆరోగ్య శిబిరం చీపురుపల్లి జి అగ్రహారం గ్రామంలో రామ మందిరం వద్ద ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరానికి. 66 కాగా, 36 మంది ఆపరేషన్ కొరకు సెలెక్ట్ కాగా, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మన్నె బాబు, మాజీ అంగన్వాడీ టీచర్, ఎంపీటీసీ, గ్రామ ప్రజలు, గోవిందరాజులు, గుడివాడ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి బలోపేతంతోనే విజయానికి బాట : చిన్న శ్రీను


**భిమిలి, పెన్ పవర్, మే 29 :** భీమిలి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆనందపురం మండలం పెద్దిపాలెంలోని చెన్నై కన్వెన్షన్‌లో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బూత్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం, అలాగే ఎస్ఐఆర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 361 మంది బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.ఈ కార్యక్ర మానికి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరా వు చిన్న శ్రీను అధ్యక్షత వహించగా, ఆయన కుమార్తె సిరమ్మ కూడా హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, స్టేట్ ఆర్గనైజర్ సెక్రటరీ హర్ష వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే అసలైన బలం అని పేర్కొన్నారు. ప్రతి బూత్‌ను పార్టీకి అండగా నిలిచే శక్తివంతమైన కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరుతో మమేకమై పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ హయాంలో అమ లు చేసిన






సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల్లో విజయా నికి బూత్ స్థాయి నిర్వహణ ఎంతో కీలకమని అన్నారు.అలాగే ఎస్ ఐ ఆర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బాధ్యతాయు తంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని బూత్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మహిళా ప్రజాప్రతినిధులు మరియు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు
## గుమ్మళ్లగొంది, దుర్గం గ్రామాల్లో ర్యాలీ నిర్వహణ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29:** ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా తొలి విడతలో గూడెం కొత్తవీధి మండలంలోని 32 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు.రీ సర్వే కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం గుమ్మళ్లగొంది, దుర్గం గ్రామాల్లో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రీ సర్వే వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. భూ రికార్డుల పారదర్శకత, హద్దుల స్పష్టత కోసం రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధుమంతి సత్యనారాయణ, మండల సర్వేయర్ శ్రీనివాస్, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# 'భారతదేశ జనాభా గణన 2027' మొదటి దశ ముగింపునకు సిద్ధం

**వివరాలు నమోదు చేసుకోవడానికి మే 30 ఆఖరు**

**జిల్లా కలెక్టర్ నిషాంతి టి**

**పాడేరు, పెన్ పవర్, మే 29:** భారతదేశ జనాభా గణన 2027లో భాగంగా జరుగుతున్న మొదటి దశ ప్రక్రియ ముగింపునకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న "ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన" ప్రక్రియ ఈ నెల జూన్‌తో ముగియనుంది. దీనికి సంబంధించిన ఎన్యుమరేటర్ల క్షేత్ర పర్యటన మే 30వ తేదీతో ముగియనుందని డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, ఆంధ్రప్రదేశ్ ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, విద్యా, ఆరోగ్య సేవల అభివృద్ధి, రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి కనీస వసతుల ప్రణాళికలు మరియు ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఈ జనాభా గణన వివరాలు అత్యంత కీలకం. దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావడానికి ప్రతి ఒక్కరి వివరాలు జనాభా గణనలో నమోదు కావడం తప్పనిసరి. ఇప్పటివరకు తమ ఇంటి వివరాలను నమోదు చేయించుకోని వారు మే 30, 2026 లోపల తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

మీ ఇంటిని సందర్శించే ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి, వారికి సరైన, ఖచ్చితమైన వివరాలను అందించి సహకరించాలని కోరడమైనది.ఒకవేళ జనాభా గణన అధికారి ఎన్యుమరేటర్ ఇప్పటివరకు మీ ఇంటికి రాకపోయినా, లేదా జనాభా గణనకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1855 కి కాల్ చేసి వివరాలు తెలియజేయవచ్చు. "మన జనగణన – మన వికాసం" అనే నినాదంతో సాగుతున్న ఈ జనాభా గణనలో ప్రజలందరూ బాధ్యతగా స్పందించి, దేశ ప్రగతిలో పాలుపంచుకోవాలని డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, ఆంధ్రప్రదేశ్ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.సంచాలకులు, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో మిగిలి ఉన్న సెన్సస్ ఆపరేషన్ పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లకు ఆదేశించారు.

## స్థానిక ఎన్నికల్లోనూ 100శాతం స్ట్రైక్ రేట్ సాధించాలి

**జనసేన నాయకులకు డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపు**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,మే 29:** సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ సాధించిన 100 శాతం స్ట్రైక్ రేట్‌ను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. శుక్రవారం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. అధిష్టానం నుంచి అందిన సమాచారం ప్రకారం సెప్టెంబర్ నెలలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. పార్టీ పోటీ చేసే ప్రతి స్థానంలో సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి శతశాతం విజయాలు సాధించే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో మమేకం కావడం, బూత్ స్థాయి కమిటీలను చురుకుగా పనిచేయించడం వంటి అంశాలపై నాయకులకు పలు సూచనలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను గ్రామ గ్రామానికీ తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సీదరి రామమూర్తి, అధికార ప్రతినిధి దివ్యలత, మండల అధ్యక్షుడు నందోలి మురళీ, మజ్జి సత్యనారాయణ, కుంచె దేవేంద్ర ప్రసాద్, వంపూరు సురేష్, మద్దెల నాగేశ్వరరావు, అప్పలరాజు, అయ్యప్ప, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధే లక్ష్యం

**విశాఖ దక్షిణంలో మెగా జాబ్ మేళా**
**ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ పరిధిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం ఘనం గా ప్రారంభించారు. రమాభానోజి ప్రాథమికోన్న త పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి యువ త నుంచి విశేష స్పందన లభించింది.జాబ్ మే ళాలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థ లు పాల్గొని అభ్యర్థుల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఎంపికైన పలువురు యువతీ యువకులకు ఎమ్మెల్యే స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. అలాగే కొత్త విద్యా సం వత్సరంలో పాఠశాలలో చేరిన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో ఇది మూడోసారి నిర్వ హిస్తున్న మెగా జాబ్ మేళా అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మం త్రి నారా లోకేష్ ఆకాంక్ష మేరకు ప్రతి కుటుంబం లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.సామాజిక భద్రత ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమవుతుందని, యువత ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవా లని సూచించారు. ఏ విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెనుకబడకూడదని, సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఎదగా లంటే విద్య అత్యంత ముఖ్యమని అన్నారు.

ఇవాళ నిర్వహించిన జాబ్ మేళాకు మంచి కంపెనీలు హాజరయ్యాయని, త్వరలోనే 40కి పైగా ప్రముఖ సంస్థలతో మరింత విస్తృత స్థాయిలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని తమతో పాటు తమ స్నేహితులు కూడా ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించాలని కోరారు.జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో ఉద్యోగార్థులు హాజరై తమ అర్హతల కు అనుగుణంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభించడం పట్ల అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెం ట్ కార్పొరేషన్ అధికారి టి. చాముండేశ్వరరా వు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి అరుణ పర్యవేక్షణలో నిర్వహించబడింది. కార్యక్రమం లో సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పి.వి. శివప్ర సాద్ రెడ్డి, కూటమి నాయకులు, 31వ వార్డు నేతలు, వివిధ హోదాల్లో ఉన్న కార్యకర్తలు పాల్గొన్నారు.




## సమిష్టి కృషితో హైబ్రిడ్ మహానాడు విజయవంతం :ప్రసాదులా...




**గాజువాక: పెన్ పవర్,మే29** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు గాజువాక నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు విజయవంతం అయ్యిందని,ఇందుకు అందరి సమిష్టి కృషే కారణమని నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశాశీలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని సూచించారని తెలిపారు. వార్డుల్లోని క్లస్టర్ ఇంఛార్జిలు,వార్డు అధ్యక్షులు,ఇంచార్జిలు,కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి మహానాడుకు వన్నె తెచ్చారని అన్నారు.పసుపు పండుగ కార్యకర్తల కళ్ళల్లో ఆనందాన్ని నింపిందన్నారు.సీఎం ఇచ్చిన ఒక్క పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా హైబ్రిడ్ మహానాడు చరిత్ర సృష్టించిశీదన్నారు.సమావేశంలో నాయకులు విజయ్ కుమార్,నాగేశ్వరరావు,నూకరాజు,కనకరాజు,బైపిల్లి గాంధీ,సత్యారావు,గణపతి, సింగూరు అనంత్,శ్రీనివాస్ వర్మ,శివప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి


**జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో ప్రతిపా దించిన 49 ప్రాజెక్టుల అమలుకు సమగ్ర ప్రణా ళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషి క్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విశాఖ ఎకనామిక్ రీజియన్‌పై సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో విఎంఆర్డిఏ, జీవీఎంసీ, టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులు, ఐటీ కన్సల్టెంట్లు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలో విఎంఆర్డిఏ నోడల్ ఏజెన్సీగా కీలక బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. జీవీఎంసీ, టూ రిజం తదితర శాఖలతో సమన్వయం చేసుకుం టూ ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.విశాఖ బేసిటీ ప్రాజెక్ట్‌ను వి.ఈ.ఆర్ ప్రణాళికలో కీలక భాగంగా తీసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మ రింత వేగవంతం చేయాలని సూచించారు. అలా గే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అను వైన భూముల ఎంపికపై దృష్టి సారించాలని తెలిపారు.అడ్వెంచర్ థీమ్ పార్క్, ఐటీ మరి యు డేటా సెంటర్లు, రహదారుల అనుసంధా నం, మౌలిక వసతుల అభివృద్ధి, లేఅవుట్లు, నివాస అవసరాలు, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకొని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. విద్యాధ రి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, ఆర్డీవో సంగీత్ మాధుర్, విఎంఆర్డిఏ, జీవీఎంసీ అధికా రులు, టూరిజం, పరిశ్రమల శాఖల ప్రతినిధు లు, కన్సల్టెన్సీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈసీఎల్జీఎస్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించిన శ్రీహరిపురం బ్రాంచ్



**ములగాడ, పెన్ పవర్, మే 29 :** విశాఖపట్నంలోని శ్రీహరిపురం బ్రాంచ్ ఆధ్వర్యం లో ఈసీఎల్జీఎస్ పథకంపై ప్రత్యేక అవగాహన సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నావల్ బేస్‌కు చెందిన బీరేం ద్ర బిష్ట్, మల్కాపురం ప్రతినిధి గణేష్ వర్మ, ఆర్‌బిఓ అధికారి హిమాన్శు పాల్గొన్నారు.

సమావేశానికి సుమారు 20 మంది వినియోగ దారులు హాజరై పథకం వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈసీఎల్జీఎస్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, ప్రత్యేక సౌకర్యాలు, అర్హతలు తదితర అంశాలను అధికారులు వివ రించారు. అలాగే వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు సమగ్ర సమాధానాలు ఇచ్చారు.పథకంపై ఆసక్తి చూపిన వినియోగదారుల వివ రాలను నమోదు చేసుకుని, భవిష్యత్తులో వ్యాపార విస్తరణకు అవసరమైన ఫాలోఅప్ చర్యలు కొనసాగించనున్నట్లు శ్రీహరిపురం బ్రాం చ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిపురం, మల్కాపురం, నావల్ బేస్, హిందుస్తాన్ షిప్‌యార్డ్, హెచ్‌పీసీ ఎల్, గంగవరం పోర్ట్, పెదగంట్యాడ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సర్లాన బాలకృష్ణ




**టెక్కలి, పెన్ పవర్ మే 29 :** టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం. రావివలస పంచాయతీ సర్పంచ్ సర్లాన బాలకృష్ణ ను వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నియమించారు. తనకు ఈ పదవి రాడానికి కృషిచేసిన వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ లకు శు క్రవారం ఒక ప్రకటనలో ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా టెక్కలి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బాలకృష్ణ ను శుక్రవారం వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ దుస్సాలువ కప్పి సత్కరించారు. బాలకృష్ణకు వైఎస్ఆర్ సీపీ రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా పదవి రావడంతో టెక్కలి నియోజకవర్గంలో పలువురు వైసీపీ నాయకులు పర్సన్ వ్యక్తం చేశారు.

## కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్త రమేష్ కు పరామర్శ

### ప్రమాదంలో గాయపడిన కార్యకర్త ఆరోగ్యం పై ఆరా

### అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్




గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29: గతవారం జీకే వీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో జరిగిన బొలెరో వాహన ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న జనసేన పార్టీ కార్యకర్త తాడి రమేష్‌ను జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రమేష్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు గడుతూరి పరమేశ్వరరావు, జీకే వీధి హెడ్‌క్వార్టర్స్ పెసా సెక్రటరీ ముక్కలి గిరిప్రసాద్ పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అవసరం

**198 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ డి. కృష్ణారావు**



జి.మాడుగుల పెన్ పవర్ జూన్ (28) గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థినులను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మంచి మార్పులు తీసుకురావచ్చని 198 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ డి. కృష్ణారావు అన్నారు. జి.మాడుగుల మండలం నుర్మతి పోలీస్ అవుట్‌పోస్ట్ పరిధిలోని నుర్మతి ఆశ్రమ బాలికల పాఠశాలలో పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డి. కృష్ణారావు మాట్లాడుతూ అమ్మాయిలను రక్షిద్దాం చదివిద్దాం అనే నినాదంతో 198 బెటాలియన్ ముందుకు సాగుతోందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించడం వల్ల భవిష్యత్తులో వారు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆడపిల్లలు విద్యావంతులైతే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై నమ్మకం ఉంచి ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ లక్ష్మణరావు, ఎస్ఐ సాయిరాం పడాల్ పాల్గొని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగ అవకాశాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 198 బెటాలియన్ అధికారులు, జవాన్లు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళాసీలపై కక్షసాధింపు చర్యలు ఆపాలి




జి.మాడుగుల.పెన్ పవర్. జూలై (28) జి.సి.సి సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్‌లో పనిచేస్తున్న కళాసీలపై కక్షసాధింపు చర్యలు నిలిపివేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. పండుబాబు డిమాండ్ చేశారు. గురువారం కళాసీలతో కలిసి మాట్లాడిన ఆయన, గత 40 సంవత్సరాలుగా రేషన్ సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న కళాసీలను అధికారులు వేధించడం సరికాదన్నారు

సివిల్ సప్లై డీఈఓగా పనిచేస్తున్న లంకెల లక్ష్మీనరసింహ దొర కళాసీలపై అనుచితంగా ప్రవర్తిస్తూ, కులదూషణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గోదాములో నిర్వహణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.

గత తొమ్మిది నెలలుగా ఎస్ఎస్ఆర్ ద్వారా కళాసీల బిల్లులు చెల్లించలేదని, దీనిపై ప్రశ్నిస్తే అధికారులు నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారని అన్నారు. అల్లూరి జిల్లాలోని ఇతర మండలాల నుంచి కళాసీల వివరాలు పాడేరు డివిజనల్ కార్యాలయానికి పంపినప్పటికీ, జి.మాడుగుల నుంచి మాత్రం ఇప్పటివరకు పంపలేదని ఆరోపించారు.

గోదాము ఇన్‌చార్జి వెంకటరమణ ఆరోగ్య పరిస్థితిని కూడా అలుసుగా తీసుకుని అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కళాసీలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు. కలసీలు బాబురావు, సత్తిబాబు, కె.శ్రీనుబాబు, జి.శ్రీనుబాబు, సురేష్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 2029 కి రాష్ట్రంలో అధికారం వైస్సార్ పార్టీ దే... వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి..




**చీపురుపల్లి పెన్ పవర్ మే 29:**రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం అని ఆ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసు నాయుడు అన్నారు. శు క్రవారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. ప్రధానంగా గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన కమిటీలు ఉత్సాహంగా పనిచేసే ఐడెంటి కార్డులు వెరిఫికేషన్ ను పూర్తి చేయాలన్నారు. ఐడెంటి కార్డులు వెరిఫికేషన్ అనంతరం ప్రతి సభ్యులకు భీమా సౌకర్యం కల్పించడానికి అవకాశం ఏర్పడుతుందని ఈ సందర్భంగా వివరించారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా ప్రధాన భూమిక పోషించాలని ఆయన కోరారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న దుష్ప్రచారాన్ని పసుపు మీడియాని ఎదుర్కొని రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాల రాసిన కూటమి ప్రభుత్వానికి కాలరాత్రి చూపించాలని వివరించారు. జిల్లాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాన్ని సాధించేదిగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడా గా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ,రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ ధన్నాన జనార్ధన, జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షుడు బెల్లాన త్రినాథరావు, మీసాల రమణ,గవిడి సురేష్, ముల్లు పైడిరాజు, ప్రభాత్ కుమార్, యర్రా శ్యామ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు బాగు చేయాలని కంపుమానుపాకలు గ్రామస్తుల వేడుకోలు

**స్వయంగా తుప్పలు తొలగించి శ్రమదానం చేసిన ప్రజలు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీ పరిధిలోని కంపుమానుపాకలు గ్రామ ప్రజలు తమ గ్రామ రహదారిని బాగు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నపాటి వర్షం పడినా రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోతుండటంతో నీరు నిల్వై వాహనాలు వెళ్లేందుకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పలుమార్లు ఈ రహదారిపై ప్రమాదాలు కూడా జరిగినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.అధికారులు స్పందించకపోవడంతో గ్రామ ప్రజలే స్వయంగా ముందుకు వచ్చి రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన తుప్పలను తొలగించి శ్రమదానం చేశారు. కంపుమానుపాకలు గ్రామ పరిధి ద్వారా సుమారు 20 గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారిని మరమ్మతు చేసి గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిసా కార్యదర్శి భూపతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల అభివృద్ధితో పారిశ్రామిక రంగానికి ఊతం ఇవ్వాలి

## డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి మౌలిక వసతు ల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ సమ ష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే సింగిల్ విండో డెస్క్ ద్వారా పారిశ్రామిక అనుమతులను వేగవంతంగా, పారదర్శకంగా మంజూరు చేయాలని నిర్దేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా పెండింగ్‌లో ఉన్న పారిశ్రామిక అనుమ తులు, భూ కేటాయింపులు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు.వివిధ పారిశ్రామిక పార్కుల్లో పెండింగ్ లో ఉన్న అనుమతులు, సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తుల క్లియరెన్స్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్ణీత గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎంఈజీ పీ, పీఎం విశ్వకర్మ తదితర స్వయం ఉపాధి పథకాల కింద అందిన దరఖాస్తుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, రుణాల మంజూరును వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారు లకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు.పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా విద్యుత్, నీటి సర ఫరా, రహదారులు, వీధి దీపాల ఏర్పాటును మెరుగుపరచాలని సూచించారు. పెదగంట్యాడ, ఆటోనగర్, నానో పార్క్ ప్రాంతాల్లో జరుగుతు న్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ భూ కేటాయింపులు, సేల్ డీడ్ అమలు, ఎంఓయూ ప్రాజెక్టుల పురోగతి, పెట్టుబడుల ఆమోద ప్రక్రియలపై ఆరా తీశారు.పారిశ్రామిక ప్రాజెక్టులు త్వరితగతిన భూమిపైకి రావడానికి అవసరమై న చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావ రణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ఆటోనగ ర్, ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగుల సౌక ర్యార్థం ఆర్టీసీ ద్వారా ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అలాగే ఆటోనగర్ పారిశ్రామిక పార్కులో నీటి వసతి కల్పనపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్ఎం సింహాచలం, వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మహానాడు విజయవంతం

### శ్రమించిన మహిళా మణులను సత్కరించిన మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు

### 12 వ వార్డు టిడిపి నాయకులు వార్డుకమిటీలో నూతన ఉత్సాహం



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 29:క్లస్టర్ -02**,మహానాడు విజయవంతం అయిన సందర్భంగా 12 వ వార్డు నాయకులు వార్డు కమిటీలో నూతనోత్సాహం నింపిందని,సమష్టి కృషితో పార్టీ బలోపేతానికి ప్రజలకు మరింత చేరువవుతామని ప్రజల సమస్యలను గుర్తించి చర్యలు చేపడతామని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు కృషి చేస్తామని, మహానాడులో కష్టపడిన 15,మంది మహిళా నాయులును వార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్, ఒమ్మి సన్యాసరావు.అన్నారు కమిటీ సన్మానించిన వారికీ ఆయన చీరలను అందజేశారు,మహిళలతో కేక్ చేయించారు ఈ కార్యక్రమం వార్డు అధ్యక్షులు, ఒమ్మి అప్పలరాజు,సత్యం,ఒమ్మి పోలరావు, సత్యం వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన భరత్, నాయకులు,మీరాపర్తి గణపతి,కృష్ణ, నమ్మి గణేష్, సర్వసిద్ధి గోపి.గోవింద్, బిసపు కనకరాజు. ధనల ఈశ్వరరావు,రామకృష్ణ, వానపల్లి గణేష్, సూరల బ్రహ్మం, వెంకటనాయుడు, జగదీ.లక్ష్మి,విజయ,శారోన్, కృష్ణ వేణి,రమా.దామోదర్, అబద్దం,ప్రకాష్,వాసు. సుధాకర్,రావిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో కిశోర వికాస వేసవి శిక్షణ

**జగ్గంపేట, పెన్ పవర్, మే 29:** స్థానిక శెట్టిబలిజపేట రామాలయంలో
కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శుక్రవారం విద్య యొక్క ప్రాముఖ్యత జీవిత లక్ష్యాల ఎంపిక అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఐసిడిఎస్ సీడీపీఓ పూర్ణిమ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్. వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అంటే పుస్తకాలు చదవడం, పరీక్షల్లో మార్కులు తెచ్చుకోవడం మాత్రమే కాదని తెలిపారు. మంచి, చెడు విచక్షణ కలిగించే జ్ఞానం, ఆలోచనలను పదును పెట్టే శక్తి, సమాజంలో గౌరవంగా బతికే దారి విద్య ఇస్తుంది. విద్య మనిషిని మనిషిగా తీర్చిదిద్దుతుంది. కుటుంబం
ఎదగడానికి, గ్రామం అభివృద్ధి చెందడానికి, దేశం ముందుకు నడవడానికి విద్యే పునాది. అందుకే పెద్దలు "విద్యే శక్తి" అని చెప్పారని గుర్తు చేశారు. అంతేకాకుండా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై బాలికలకు వివరంగా అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోతుందని, ఆరోగ్యం




దెబ్బతింటుందని, భవిష్యత్తు చీకటిమయం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, మహిళా పోలీస్, ఎమ్ఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎమ్, ఆశ, విఓఏ, అంగన్‌వాడీ ఆయాలు, పెద్ద సంఖ్యలో బాల బాలికలు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి కె.కె రాజు






## విశాఖపట్నంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ అక్ర మాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విశాఖప ట్నంలోని డాబాగార్డెన్ ఎల్ఐసీ భవనం సమీ పంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వ. హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు
మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం రాష్ట్రం లోని 40 లక్షల నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగాలు వచ్చే వరకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని హామీలు ఇచ్చిందని గుర్తు చేశా రు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించి యువతను మోసం చేసిందని విమర్శించారు. డీఎస్సీ పరీ క్షల్లో ప్రతిభ, మెరిట్ ఆధారంగా అర్హత సాధించి న యువతీ యువకులకు కూడా తీవ్ర అన్యా యం జరిగిందని, ఈ పరిస్థితిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఉద్యోగాలు కల్పించకపోగా యువత భవిష్యత్తుతో ఆడుకుంటూ వారిని మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా వారి తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ స్కాం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో "సూపర్ సిక్స్", "సూపర్ సెవెన్" పేరుతో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ రంగా ల్లో ఎన్ని ఉద్యోగాలు కల్పించారో ప్రజలకు వెల్లడించాలని కోరారు. యువత ఆశలను వమ్ము చేసిన ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమని స్తున్నారని, రానున్న రోజుల్లో యువతే ఈ ప్రభు త్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యా ణి, కుంభ రవిబాబు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ద్రోణంరాజు శ్రీవత్సవ్, నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, పెడాడ రమణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా మార్గదర్శకంతో బాలబాలికల్లో చైతన్యం

**వికాసం సమ్మర్ క్లాసుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన**



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 29** ఆత్రేయపురం మండలం వెలచేరు యు.జి. పాలెం అంగన్‌వాడీ కేంద్రం శుక్రవారం విద్యా చైతన్యంతో కళకళలాడింది. కొత్తపేట ప్రాజెక్టు పరిధిలో కిపోకి వికాసం సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్లాసులు బాలబాలికలకు విజ్ఞాన వేదికగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యా ప్రాముఖ్యత, కెరీర్ మార్గదర్శకత్వం, వ్యక్తిత్వ వికాసం మరియు నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. చిన్నారుల భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి పెట్టేలా కిశోర బాలబాలికలకు పలు సూచనలు అందించారు. అలాగే రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాధాన్యతను వివరించి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం పి.పి.పి. పథకం పై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి పథకం ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. పద్మావతి సమన్వయం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, తల్లులు మరియు స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సమ్మర్ క్లాసులు విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఎంఎన్ఆర్ యూత్ సేవా కార్యక్రమాలు



**జగ్గంపేట, పెన్ పవర్, మే 29:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షులు సామాజిక సేవకులు ముసిరెడ్డి నాగేశ్వరరావు పుట్టినరోజును ఎంఎన్ఆర్ యూత్ సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిదాయకంగా నిర్వహించింది. జగ్గంపేట ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద 500 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. పేదల మధ్య కేక్ కట్ చేసి, వారి ఆశీస్సులు అందుకున్నారు. ఎంఎన్ఆర్ ప్రతినిధులు బిక్కిన బాబి, కాకరపల్లి కామేష్ మాట్లాడుతూ నాగేశ్వరరావు నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తాడని తెలిపారు. ఉదయం లేచింది మొదలు గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా తానే ముందుంటాడని చెప్పారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సహకారంతో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, సిమెంట్ రోడ్లు, త్రాగునీరు, మౌలిక వసతులపై నిరంతరం కృషి చేస్తున్నాడని వివరించారు.

# శ్రీ వన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హోమం



**అన్నవరం పెన్ పవర్ మే 29:** కాకినాడ జిల్లా, అన్నవరం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన, శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి ,దేవస్థానం ఆధ్వర్యంలో, క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న, శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో, శుక్రవారం సందర్భంగా , ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ,శ్రీ వనదుర్గ అమ్మవారిని ,వివిధ రకముల పుష్పములతో అలంకరించి ,ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం వేద పండితులు ,వ్రత పురోహితులు, అమ్మవారికి, శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు ,పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు, వేద పండితులు ,వేద ఆశీర్వచనం గావించి గా, ఆలయ అర్చకులు, తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు,, ఆలయ ప్రధాన అర్చకులు , ఆలయ అర్చకులు , వ్రత పురోహితులు, , దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను కాల్చవద్దు.... వ్యవసాయాధికారి పి గాంధీ...

**శంఖవరం పెన్ పవర్ మే 29:-** పంటకోత అనంతరం రైతులు పొలంలో ఉన్న పంట వ్యర్థాలను కాల్చవద్దని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో అరెంపూడి,
కత్తిపూడి గ్రామాల్లో ఖరీఫ్ సాగుకు సమాయత్తం కార్యక్రమం నిర్వహించారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా నేలలో ఉన్న ముఖ్య పోషకాలైన నత్రజని, భాస్వరం, సేంద్రీయ కర్బనశీ కోల్పోయి, పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గుతుందని వివరించారు. వీటి ద్వారా వచ్చే పొగ ద్వారా వాయు కాలుష్యంతో పాటు ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను భూమిలోనే కలియదున్నడం ద్వారా సేంద్రీయ ఎరువుగాను,వ్యర్థాలను కంపోస్ట్ గాను తయారు చేయొచ్చని వివరించారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత, వరిలో స్వల్పకాలిక రకాల సాగు,ఆరుతడి పంటల ప్రాధాన్యత,



పి ఎం డి ఎస్ విత్తనాల ప్రాముఖ్యత,ఉద్యాన పంటల సాగు మరియు రాయితీలు, కౌలు రైతులు గుర్తింపు వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయ ఉద్యాన సహాయకులు జగదీశ్, గోవిందరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**కాకినాడ, పెన్ పవర్,మే 29:** కాకినాడ 3వ బెటాలియన్ ఏపీఎస్పీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న 300 మంది ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడ ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లు, వీడియోల ద్వారా పలు కీలక అంశాలను వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ప్రాముఖ్యత, సీట్ బెల్ట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతపై అవగాహన కల్పించారు. అలాగే జీబ్రా లైన్లు లేని ప్రాంతాల్లో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించరాదనే నిబంధనలను వివరించారు. రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు రూ.1.50 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందించే ప్రభుత్వ పథకం గురించి కూడా ట్రైనీలకు వివరించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న "ఆపరేషన్ దండాయన్" కార్యక్రమం, ఈవ్ టీజింగ్ నివారణ చర్యలపై కూడా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నేపథ్యంలో ఫేక్ లోన్ యాప్స్, ఆన్‌లైన్ ఉద్యోగ మోసాలు, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ వంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా వివరించారు. శాంతిభద్రతల సమస్యలు, అత్యవసర పోలీస్ సహాయం కోసం 112, సైబర్ ఆర్థిక మోసాల ఫిర్యాదుల కోసం 1930, గంజాయి రవాణా, విక్రయాల సమాచారం కోసం 1972 టోల్ ఫ్రీ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# జగ్గంపేటలో శాశ్వత చలివేంద్రం ప్రారంభించిన నాగేంద్ర చౌదరి




**జగ్గంపేట, పెన్ పవర్, మే 29:** పాలచర్ల అనంతలక్ష్మి జ్ఞాపకార్థం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేస్తున్న ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సీ వద్ద మానవీయ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఎండల తీవ్రత నుండి ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించే సంకల్పంతో 365 రోజులు అందుబాటులో ఉండేలా శీతల ఫిల్టర్ వాటర్‌తో కూడిన చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మనిషి జీవితంలో సేవాభావం కన్నా గొప్పది మరొకటి లేదు అన్న పాలచర్ల అనంతలక్ష్మి మాటలే స్ఫూర్తిగా, ఆమె చూపిన మానవతా మార్గంలో నడవడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని నాగేంద్ర చౌదరి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతామని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.

# శ్రీ సత్య దేవుని నిత్య అన్నదాన పథకానికి రూ. 1,00,00/-లు విరాళం



**అన్నవరం పెన్ పవర్ మే 29:** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి అనంతపురం జిల్లా పామిడి వాస్తవ్యులు రూ. 1,00,000/- విరాళంగా దేవస్థానం అధికారులకు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ది. 20-04-2027 తేదీన అన్నదానం జరిపించాలని దాత కోరినారు. దేవస్థానశీ అధికారులు దాతకు శ్రీ స్వామివారి చిత్రపటం అందజేసి అభినందించారు.

## గెలిపించలేని సెంచరీ కంటే.. జట్టును గెలిపించే 80 పరుగులే నాకు ఎక్కువ: వైభవ్

- జట్టు గెలుపు ముందు వ్యక్తిగత రికార్డులు దిగదుడుపేనన్న వైభవ్ సూర్యవంశీ
- చిన్నప్పటి నుంచి తన తండ్రి నేర్పిన క్రమశిక్షణే దీనికి కారణమని వెల్లడి
- గెలిపించలేని సెంచరీ కన్నా, గెలిపించే 80 పరుగులే విలువైవని వ్యాఖ్య
- అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మరుసటి రోజే ప్రాక్టీస్ ప్రారంభించానని వెల్లడి
- ఐపీఎల్ ట్రోఫీ గెలిస్తే సపోర్ట్ స్టాఫ్, అభిమానులకు అంకితమిస్తానని ప్రకటన




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు పరిణతితో కూడిన మాటలతోనూ ఆకట్టుకుంటున్నాడు. వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టు విజయానికే తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ స్ఫూర్తి తనకు తన తండ్రి నుంచి వచ్చిందని స్పష్టం చేశాడు. జియో హాట్‌స్టార్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు."చిన్నప్పటి నుంచి మా నాన్న ఒకే మాట చెప్పేవారు. నువ్వు సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ సెంచరీ చేసినా.. ఆ పరుగుల వల్ల జట్టు గెలవకపోతే అవి వ్యర్థం. అవి నీ వ్యక్తిగత రికార్డులకు పనికొస్తాయి తప్ప జట్టుకు ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పేవారు. అందుకే, గెలిపించలేని సెంచరీ కంటే, జట్టును గెలిపించే 80 పరుగులే నాకు ఎక్కువ విలువైనవి" అని వైభవ్ వివరించాడు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై మూడు పరుగుల తేడాతో సెంచరీ చేజారినప్పటికీ, తన దృక్పథం మారలేదని తెలిపాడు.

2026 అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మరుసటి రోజే ప్రాక్టీస్‌కు హాజరవడం వెనుక ఉన్న క్రమశిక్షణ గురించి వివరిస్తూ.. ఇదంతా తన తండ్రి చలవేనని చెప్పాడు. "ఒక్క రోజు ప్రాక్టీస్ చేయకపోయినా నా జీవితం నెమ్మదించినట్లు అనిపిస్తుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే ఐపీఎల్ రాబోతోంది. వన్డే ఫార్మాట్ నుంచి టీ20 ఫార్మాట్‌కు మారాల్సి ఉన్నందున, నా గేమ్‌పై దృష్టి పెట్టడానికి వెంటనే ప్రాక్టీస్ అవసరమని భావించాను" అని తెలిపాడు.జట్టు టోర్నీలో ఎంత ముందుకు వెళితే.. తనకు కూడా సెంచరీలు, రికార్డులు సృష్టించే అవకాశాలు అన్ని ఎక్కువగా వస్తాయని వైభవ్ అభిప్రాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ సపోర్ట్ స్టాఫ్ పాత్రను కొనియాడాడు. ఒకవేళ తాము ట్రోఫీ గెలిస్తే, ఆ విజయాన్ని తమ కోచ్‌లు, ఫిజియోలు, ట్రైనర్లతో పాటు ఆర్ఆర్ అభిమానులకు అంకితమిస్తానని ప్రకటించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. 15 ఇన్నింగ్స్‌లలో 242.86 స్ట్రైక్ రేట్‌తో విధ్వంసకర బ్యాటింగ్ చేస్తూ 680 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 65 సిక్సర్లు బాదిన వైభవ్, ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు, 200కు పైగా స్ట్రైక్ రేట్‌తో 600కు పైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

# ఆ మ్యాచ్ అనంతరం సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్ కంటతడి పెట్టారా?

- ఫ్యాక్ట్ చెక్‌లో ఎడిట్ చేసిన ఫొటోలు, వీడియోలని తేలిన వైనం
- కావ్య మారన్ కంటతడి పెడుతుంటే ఇషాన్, ముత్తయ్య ఓదారుస్తున్నట్లు ఫొటోలు వైరల్
- ఏఐ ద్వారా వీడియోలను రూపొందించిన నెటిజన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా రెండురోజుల క్రితం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓడిపోయింది. దీంతో ఐపీఎల్ నుంచి నిష్క్రమించింది. ఈ సమయంలో సన్ రైజర్స్ యజమాని కావ్య మారన్ కన్నీరు పెట్టుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఫ్యాక్ట్ చెక్ చేస్తే, ఆమె కన్నీరు పెట్టుకున్న వీడియోలు ఎడిట్ చేసినవని వెల్లడైంది.ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 244 పరుగుల లక్ష్యాన్ని సన్ రైజర్స్ ఛేదించలేక, 196 పరుగులకే కుప్పకూలింది. దీంతో కావ్య మారన్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.మ్యాచ్ అనంతరం సన్ రైజర్స్ ఆటగాళ్లు ఇషాన్ కిషన్, కోచ్ ముత్తయ్య మురళీధరన్‌తో కావ్య మారన్ మాట్లాడుతూ ఉన్న ఫొటోలను ఎడిట్ చేసి, సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేశారు. కొంతమంది కృత్రిమ మేధ (ఏఐ)ని ద్వారా ఏడుస్తున్నట్లుగా వీడియోలను రూపొందించారు. ఆమె ఏడుస్తుంటే ముత్తయ్య, ఇషాన్ ఓదారుస్తున్నట్లు వీడియోలో ఉంది.

## IPL 2026 ఫైనల్‌కి ముందు చిక్కుల్లో కోహ్లీ.. ఇకపై ఈ గ్లాసెస్ పెట్టుకుంటే కఠిన చర్యలు !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకవైపు ఐపీఎల్ 2026 సీజన్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో తలపడే రెండో జట్టు ఏదో తేలిపోయే క్వాలిఫైయర్ 2 మ్యాచ్ కోసం ఫ్యాన్స్ అంతా ఎంతో ఉత్కంఠగా వెయిట్ చేస్తున్నారు. కరెక్ట్‌గా ఇలాంటి టైమ్‌లోనే బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియాఒక సెన్సేషనల్ రూల్‌ను తీసుకొచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగే పరిమిత ప్రాంతాల్లో ఆడియో, వీడియో రికార్డింగ్ ఫీచర్స్ ఉన్న స్మార్ట్ గ్లాసెస్ వాడకంపై బీసీసీఐ కంప్లీట్ బ్యాన్ విధించింది.

**హాట్ టాఫిక్ గా బీసీసీఐ నిర్ణీయం:**

బీసీసీఐ యాంటీ కరప్షన్ అండ్ సెక్యూరిటీ యూనిట్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు క్రికెట్ సర్కిల్స్‌లో "హాట్ టాపిక్"గా మారింది. ఈ కొత్త రూల్ వల్ల ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో పాటు రిషభ్ పంత్ వంటి టాప్ ప్లేయర్స్ కోట్ల రూపాయల బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ కోల్పోయే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

**కోహ్లీ యాడ్ చేయడం వల్లే ఈ నిర్ణయమా?:**

ప్రస్తుతం ఐపీఎల్ లైవ్ బ్రాడ్‌కాస్టింగ్‌లో విరాట్ కోహ్లీ యాక్ట్ చేసిన ' స్మార్ట్ గ్లాసెస్ యాడ్స్ విపరీతంగా ప్లే అవుతున్నాయి. ఈ అడ్వర్టైజ్‌మెంట్‌లో కోహ్లీ ఆ గ్లాసెస్ పెట్టుకుని ప్రాక్టీస్ చేస్తూ, మెటా ఏఐ ని క్వశ్చన్స్ అడుగుతూ కనిపిస్తాడు. ఈ స్మార్ట్ గ్లాసెస్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్, మెసేజింగ్, వీడియో రికార్డింగ్ ఈజీగా చేయొచ్చు.

**ఈ గ్యాడ్జెట్స్‌తో మ్యాచ్ ఫిక్సింగ్:**

ఇలాంటి హైటెక్ గ్యాడ్జెట్స్ వల్ల మ్యాచ్ ఫిక్సింగ్, లైవ్ ఇన్ఫర్మేషన్ లీక్ అయ్యే ప్రమాదం ఉందని భావించిన బీసీసీఐ ఏసీఎస్‌యూ.. ప్లేయర్స్, సపోర్ట్ స్టాఫ్, మ్యాచ్ అఫీషియల్స్ ఎవరూ కూడా వీటిని గ్రౌండ్‌లోకి లేదా డ్రెస్సింగ్ రూమ్‌లోకి తీసుకురాకూడదని ఆర్డర్స్ పాస్ చేసింది. ఈ బ్యాన్ ఎఫెక్ట్ వల్ల 'ఘుఎశ్రీవఎ' బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విరాట్ కోహ్లీ సదరు కంపెనీతో ఉన్న కోట్ల రూపాయల స్పాన్సర్‌షిప్ డీల్‌ను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

**రిషభ్ పంత్‌కూ తప్పని తిప్పలు!**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇండియా గెలిచినప్పుడు రిషభ్ పంత్ ఈ గ్లాసెస్ పెట్టుకుని సెలబ్రేషన్స్ వీడియోలు రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పెట్టగా అవి తెగ వైరల్ అయ్యాయి. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ ప్రాక్టీస్ సెషన్‌లోనూ ఈ స్మార్ట్ గ్లాసెస్ వేసుకుని వీడియోలు షూట్ చేశాడు. దీంతో ఇప్పుడు ఐపీఎల్ 2026 లో పెట్టిన ఈ రూల్, త్వరలోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌లోనూ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే పంత్ లాంటి ఆటగాళ్లు తమ పర్సనల్ షూటింగ్స్ కోసం వీటిని వాడటం కుదరదు.

**బీసీసీఐ రూల్ వెనుక అసలు రీజన్ ఇదే:**

క్రికెట్‌లో అవినీతిని, బెట్టింగ్ నెట్‌వర్క్‌ను అరికట్టడానికి బీసీసీఐ ఎప్పుడూ అలర్ట్‌గా ఉంటుంది. డ్రెస్సింగ్ రూమ్‌లోకి మొబైల్ ఫోన్లు ఎలాగైతే అలౌ చేయరో, అలాగే కెమెరా, మైక్, ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న ఈ స్మార్ట్ గ్లాసెస్‌ను కూడా నిషేధించడం భద్రతా పరంగా అవసరమని బోర్డు భావించింది. ప్లేయర్స్ బ్రాండ్స్ ద్వారా కోట్లు సంపాదించుకున్నా.. ఆట యొక్క పారదర్శకత విషయానికొస్తే బీసీసీఐ "నో కాంప్రమైజ్" అని ఈ నిర్ణయంతో మరోసారి ప్రూవ్ చేసింది.



కాజల్ అగర్వాల్ పింక్ అవుట్‌ఫిట్ లుక్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది

# తక్కువ టైంలో షూట్ .. బాక్సాఫీస్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ మూవీస్!




ఒక సినిమా తీయాలంటే నెలలు, ఒక్కోసారి ఏళ్ల తరబడి టైం పడుతుంది. కానీ టాలీవుడ్‌లో కొన్ని సినిమాలు మాత్రం చాలా తక్కువ రోజుల్లో, మరికొన్ని కేవలం గంటల వ్యవధిలోనే షూటింగ్ పూర్తి చేసుకుని బాక్సాఫీస్ దగ్గర వండర్స్ క్రియేట్ చేశాయి. తక్కువ బడ్జెట్‌లో, తక్కువ సమయంలో తెరకెక్కి.. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన ఆ క్రేజీ సినిమాలు ఏవో, వాటి వెనుక ఉన్న ఆసక్తికర కథలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**29 రోజుల్లోనే చిరంజీవి రికార్డు:**

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ మైలురాయి 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' మూవీ. ఇక కోడి రామకృష్ణ డైరెక్షన్ లో 1980లో వచ్చిన ఈ బ్లాక్ బస్టర్ సినిమా షూటింగ్‌ను కేవలం 29 రోజుల్లోనే పూర్తి చేసేశారు. అప్పట్లో ఇదొక పెద్ద రికార్డుగా నిలిచింది.

**కల్ట్ క్లాసిక్ 'పెళ్లి చూపులు':**

విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా తరుణ్ భాస్కర్ డైరెక్షన్‌లో వచ్చిన 'పెళ్లి చూపులు' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో మనందరికీ తెలుసు. ఇక ఈ కల్ట్ క్లాసిక్ మూవీని చాలా తక్కువ బడ్జెట్‌తో, కేవలం 25 నుంచి 30 రోజుల్లోనే చకచకా షూట్ చేసి థియేటర్లలోకి తెచ్చారు.అప్పట్లో యూత్‌కు ఈ సినిమా తెగ నచ్చేసింది.

**40 రోజుల్లో 'స్వామి రారా':**

ఇక నిఖిల్ సిద్ధార్థ్, స్వాతి కాంబినేషన్‌లో వచ్చిన క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'స్వామి రారా'. సుధీర్ వర్మను టాలెంటెడ్ డైరెక్టర్‌గా నిలబెట్టిన ఈ సినిమాను కేవలం 40 రోజుల్లోనే కంప్లీట్ చేశారు. ఇక థియేటర్లలో ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది.

**సింగిల్ షెడ్యూల్‌లో నాగార్జున 'గగనం':**

ఇక కింగ్ నాగార్జున హీరోగా, రాధామోహన్ డైరెక్షన్‌లో వచ్చిన ఎయిర్ హైజాక్ డ్రామా 'గగనం'. ఈ సినిమాను ఎలాంటి కమర్షియల్ హంగులు లేకుండా, చాలా తక్కువ రోజుల్లోనే దాదాపు 35 రోజుల్లో సింగిల్ షెడ్యూల్‌లోనే కంప్లీట్ చేశారు. ఇక విమర్శకుల నుంచి కూడా ఈ సినిమాకు భారీ ప్రశంసలు దక్కాయి.

**కేవలం 11 గంటల్లోనే సినిమా:**

ఇక పి.సి. ఆదిత్య దర్శకత్వంలో 2011లో వచ్చిన '11 అవర్స్' అనే తెలుగు చిత్రం ఒక పెద్ద ప్రయోగం. ఈ సినిమా షూటింగ్‌ను ఏకంగా 11 గంటల్లోనే ఫినిష్ చేసి 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకున్నారు.

**సింగిల్ షాట్‌లో హన్సిక '105 మినిట్స్':**

హన్సిక మోత్వాని ఒకే ఒక్క క్యారెక్టర్‌గా నటించిన సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ '105 మినిట్స్' మూవీ. ఇక రాజు దుస్సా తీసిన ఈ సినిమాను ఒక్క కట్ కూడా లేకుండా సింగిల్ షాట్‌లో రికార్డు స్థాయిలో చాలా తక్కువ టైంలోనే షూట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. సినిమా హిట్ అవ్వడానికి వందల రోజులు షూటింగ్ చేయాల్సిన అవసరం లేదు, మంచి కంటెంట్ ఉంటే చాలని ఈ సినిమాలు నిరూపించాయి. ఇక తక్కువ టైంలోనే అద్భుతాలు సృష్టించిన ఈ చిత్రాలు ఎందరో కొత్త దర్శకులకు, నిర్మాతలకు ఎప్పటికీ ఒక పెద్ద ఇన్‌స్పిరేషన్.



శ్రద్ధా దాస్ పూల చీరలో కలకాలం అందం మరియు ఆకర్షణతో అబ్బురపరిచింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com